# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**మంగళవారం, ఫిబ్రవరి 22, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 3**

**శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 3**

## TUESDAY, THE 22nd FEBRUARY, 2011

**13 L.A. VII SESSION, VOL—I No. - 3**

***3 - Phalgun, 1932 - S.E.***

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : మూడవ రోజు)**

మంగళవారం, ఫిబ్రవరి **22, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు
3. ప్రభుత్వ బిల్లులు
అ) 2011, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు
ఆ) 2011, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు, పశుగణ) మార్కెట్ల (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినవి)
4. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
5. గవర్నరు ప్రసంగంపై తీర్మానంపై చర్చ
6. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
7. గవర్నరు ప్రసంగంపై తీర్మానంపై చర్చ (కొనసాగింపు)
8. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
9. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)
10. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
11. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం;తీర్మానం
12. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
13. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
14. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

-----------

ఉ.9-00

(సభ ఉ. **9.00** గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: First, let me read out the various notices given for Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others regarding "the need to release the arrested students agitating for establishing separate Telangana State."

2) An Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding "the proposed 48 hours bandh for separate Telangana State."

3) An Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding "the need to clarify the stand of Congress Party on Telangana issue and to remove the hardships to public.

All the notices given for Adjournment Motions have been disallowed.

(తెలుగుదేశం సభ్యులు సార్, సార్ అని అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్) (మైక్ లేకుండా) : తెలంగాణ వ్యాప్తంగా ఇంత ఆందోళన జరుగుతుంటే, ఉద్యమాలు కొనసాగుతుంటే............

(తెరాస సభ్యులు పోడియం వద్దకు వచ్చి జై తెలంగాణ, జై జై తెలంగాణ అని నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: We are losing valuable time. Please cooperate. గవర్నర్‌గా ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో మీరు ఎటువంటి సమస్యలపైన అయినా మాట్లాడడానికి మీకు అవకాశం దొరుకుతుంది కదా!

(అంతరాయం)

You will be given the opportunity. But this is not proper.

(తెలంగాణ కోసం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని రాసి ఉన్న ప్లకార్డులను తెరాస సభ్యులు సభలో ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

Please do not display any placards or exhibits in the House.

(తెరాస సభ్యులచే నినాదాల కొనసాగింపు)

(విద్యార్థులు, ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

Please résumé your seats.

(Interruptions)

ఇప్పటికే మూడు రోజులు గడిచిపోయింది. దయచేసి సహకరించండి. అదే అంశంపైన మీరు మాట్లాడుకోవచ్చు కదా! మీకు అవకాశం కల్పించడానికి సిద్ధంగా ఉన్నాం.

(తెరాస సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

మీకు అవకాశం ఇస్తున్నాం. మీరు ఏ సమస్యపైన అయినా మాట్లాడండి. You can discuss on any subject during the debate on Governor's Address.

శ్రీ ఈటెల రాజేందర్ (మైక్ లేకుండా) : మా ఇష్యూయే తెలంగాణ సార్.

MR.DEPUTY SPEAKER: I am doing my level best to run the House. I am even ready to run the House for extended hours. The Chair is ready to co-operate in this regard.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర): అధ్యక్షా, మీ ద్వారా సభలో ఉన్న సభ్యులందరికీ కూడా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి, తెలుగుదేశం పార్టీలకు చెందిన సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నర్‌గారు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ఈ సభలో గత మూడు రోజులనుంచి వాయిదా వేసుకుంటూ వస్తున్నాం. ఈ తీర్మానంపై మాట్లాడేటప్పుడు మీ భావనలను, మీ ఆలోచనలను, తెలంగాణ విషయమై మీరు ఏమి చెప్పాలనుకున్నారో, మీరు చెప్పదలచుకున్న అభిప్రాయాలను చాలా స్పష్టంగా చెప్పడానికి అవకాముంది. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన ఈ చట్టసభకు మీరు శాసనసభ్యులుగా గెలిచి వచ్చారు. శాసనసభ్యత్వాన్ని మీరు ఉపయోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. సభా సమయాన్ని ఉపయోగించుకోండి. కేవలం సభను అడ్డుకోవడం ద్వారా మీరు సభలో ఏ ఉద్దేశంతో గెలిచి వచ్చారో, మీరు ఆ అభిప్రాయాలను చెప్పలేకపోతున్నారు. అవి చెప్పకుండా కేవలం ఈ సభను అడ్డుకోవడం కోసం మాత్రమే మీరు ఉపయోగించుకొంటున్నారు తప్ప మీ మీ అభిప్రాయాలను శాసన సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసే అవకాశాన్ని మీరు ఏమాత్రం ఉపయోగించుకోలేకపోతున్నారు. దయచేసి ఈ అవకాశాన్ని మీరు చక్కగా

ఉపయోగించుకొని చర్చలో మీరు పాల్గొని స్పష్టంగా చెప్పవచ్చని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సభను నడవనివ్వండి. తద్వారా సభ్యులందరి అభిప్రాయాలను తెలుసుకొనే అవకాశం రానివ్వండి.

(తెరాస సభ్యులు నినాదాలు కొనసాగించసాగారు)

MR.DEPUTY SPEAKER: He has made an appeal. మీరు ఎటువంటి అంశాలపైన మాట్లాడాలనుకొన్నా మీకు చక్కటి అవకాశముంది. గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మీరు ఏ అంశంపైన అయినా చర్చించుకోవచ్చు. దయచేసి ఆ విధంగా ఉపయోగించుకోండి. దయచేసి సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేసుకోకండి.

(తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

Rajender garu, please ask your members to come back.

(Interruptions)

I am doing my best to run the House. మీరు ఎక్కువ సమయం కావాలన్నా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాం.

(Interruptions)

You are leaving me with no option.

డా.నాగం జనార్దనరెడ్డి (నాగర్ కర్నూలు) (మైక్ లేకుండా) : శాసనసభ్యుల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి.

శ్రీ ఎం .నర్సింహులు (తుంగతుర్తి) (మైక్ లేకుండా) : ఏమి న్యాయం సార్ ఇది?

(Interruptions)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats.

(Interruptions continued)

Now, the House is adjourned for 15 minutes.

**(The House then adjourned at 9.07 AM for 15 minutes)**

ఉ.10.00

(The House re-assembled at 10-07a.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

MR.DEPUTY SPEAKER: All the questions listed in the agenda are postponed. All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

1. "A copy of the 36th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2009-10, as required under Section 619-A of the Companies Act, 1956."
2. "A copy of the 33rd Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A of the Companies Act, 1956.
3. "A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2009, as required under Section 619-A (2) of the Companies Act, 1956.
4. "A copy of the Statement on Half Yearly Review of the trends in receipts and expenditure in relation to the Budget at the end of the Half Year of the financial year 2010-11, as per the second proviso under Section 9(2) of Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005."
5. "A copy of the 22nd Annual Report of the Andhra Pradesh Technology Services Limited for the year 2007-2008, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

Now, let us take up Government Bills.

(Interruptions)

(తెరాస సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

దయచేసి సహకరించండి. Please co-operate.

(విద్యార్థులు, ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు "పార్టీలన్నీ ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నినాదాలు చేయసాగారు)

## ప్రభుత్వ బిల్లులు

## అ) 2011, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KASU VENKATA KRISHNA REDDY (Minister for Cooperation): Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2011."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2011."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## ఆ) 2011, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయ ఉత్పత్తులు, పశుగణ) మార్కెట్ల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI ANAM RAMNARAYANA REDDY(Minister for Finance) (Deputizing the Hon'ble Minister for Marketing & Warehousing): Deputy Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2011.

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2011.

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(శాసనసభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

(సీపీఐ పార్టీకి చెందిన సభ్యులు కూడా పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

("శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి" అని "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

I request the Hon'ble Members to please co-operate.

(తెలుగుదేశం సభ్యులు "పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబూనితమ తమ సీట్ల వద్ద నిలబడి ప్రదర్శించసాగారు)

Don't display exhibits in the House. I am advising all the Members not to display exhibits in the House. Please do not display exhibits in the House. Please co-operate.

ఉ.10.10

(ఈ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు 'విద్యార్థులు, ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి, తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి, తెలంగాణా అడిగితే రచ్చబండ పేరుతో రాక్షసంగా కొడతారా?' అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ స్పీకర్ పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తూ 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' అని నినాదాలు చేయసాగారు)

MR. DEPUTY SPEAKER: Please do not display any exhibits in the House. Please co-operate.

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER: Let us take up the discussion.

(ఈ సందర్భంలో కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నుండి ముందుకువచ్చి స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి 'పార్లమెంట్ లో తెలంగాణా బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలి' అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Please advice your members.

(సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన ఫ్లోర్‌లీడర్లు తమ, తమ స్థానాల వద్ద నిలబడి తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సభ ఎలా జరపాలనేది మీరే చెప్పండి. సభ జరగాలా, వద్దా? సభ సజావుగా జరగాలన్నప్పుడు అందరూ కోపరేట్ చేయాలండీ. I cannot give mike like that. All of you have to co-operate. Now, discussion on Motion of Thanks on the Governor's Address.

(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా అని గట్టిగా నినాదాలు చేయసాగారు. టీడీపీ సభ్యులు కొందరు పోడియం వద్దకు వచ్చి పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు

అంతరాయం కలిగించసాగారు. మరోవైపు అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి 'వైఎస్ఆర్ ఆశయాలు వెంటనే నెరవేర్చాలి, విద్యార్థుల ఫీజులు వెంటనే చెల్లించాలి' అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: అధ్యక్షా, గవర్నర్ గారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన అంశంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు గాను మీకూ, ప్రభుత్వానికి మరియు సభలో వున్నటువంటి సభ్యులందరికీ కూడా నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అధ్యక్షా, ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి అనేక చర్యల ద్వారా సాధించిన అభివృద్ధి ఫలాలన్నింటినీ కూడా రాష్ట్రంలో వున్నటువంటి అత్యంత పేదవాడికి సైతం అందించాలనేటటువంటి ఆలోచనతో, ఆ విధంగా అందించేటటువంటి కార్యక్రమంలో భాగంగా ఇంకా కొంతమంది అక్కడక్కడా మిగిలిపోయి వుంటే వారికి కూడా ఆ ఫలాలు అందించాలనే ఆలోచనతో చేపట్టినటువంటి రచ్చబండ కార్యక్రమం ద్వారా ఈ మధ్యనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రామ, గ్రామాన ప్రజలతో మమేకమై చేసినటువంటి రచ్చబండ కార్యక్రమం మనందరికీ తెలిసిందే. ఉదాహరణకు తీసుకుంటే ఈ రాష్ట్రంలో వున్నటువంటి పేద ప్రజానీకానికి ఇప్పటికే అందిస్తున్నటువంటి రేషన్‌కార్డుల ద్వారా ఇచ్చేటటువంటి బియ్యం దాదాపు రెండు వేల కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తూ, ఇంకా మిగిలిపోయినటువంటి ప్రజానీకానికి కూడా అందించాలనేటటువంటి ఆలోచనతోనే ఈ రచ్చబండ కార్యక్రమంలో అదనంగా మరికొన్ని రేషన్‌కార్డులను అందించడం జరిగింది. అధ్యక్షా, మీక్కూడా తెలియంది కాదు. ఈ రాష్ట్రప్రభుత్వం పారదర్శకమైనటువంటి పరిపాలనతో, స్పష్టమైన పరిపాలనతో, ఆర్థిక నిర్ణయాలతో ఈ రాష్ట్రంలో వున్నటువంటి ఆర్థిక రాబడిని పెంచుకోవడమే కాకుండా వచ్చినటువంటి ఆర్థిక ఫలాలను ప్రజలకు అందించేటటువంటి కార్యక్రమం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చేసిందని చెప్పడానికి కూడా నేను చాలా సంతోషిస్తున్నాను.

(అప్పటికే ఒకవైపు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన టీఆర్ఎస్ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు పెద్ద పెట్టున జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ, పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగిస్తుండగా, మరోవైపు అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి 'వైఎస్ఆర్ ఆశయాలు వెంటనే నెరవేర్చాలి, విద్యార్థుల ఫీజులు వెంటనే చెల్లించాలి' అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: I once again request the Hon'ble Members to please resume their seats.

## గవర్నరు ప్రసంగంపై తీర్మానంపై చర్చ

శ్రీ మల్లు భట్టివిక్రమార్క: ఈ రాష్ట్రంలో ఇప్పటివరకూ వున్నటువంటి 65 లక్షల పెన్షన్లతోబాటు ఇంకా మరికొన్ని పెన్షన్లు కూడా ప్రజానీకానికి అందించాలనేటటువంటి ఆలోచనతో రచ్చబండ కార్యక్రమం చేపట్టిన సందర్భంలో, అదనంగా 2,500 కోట్ల రూపాయల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నప్పటికీ, ఆ భారాన్ని కూడా భరిస్తూ రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టిన విషయం మీకు తెలియంది కాదు. ఉదాహరణకి 1,970 కోట్లతో 68 లక్షల పెన్షన్లని ఈ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. అక్కడదాకా ఎందుకు అధ్యక్షా.. ఈ రాష్ట్రంలో వున్నటువంటి

పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలకు వైఎస్ఆర్ అభయహస్తం పథకం పేరుతో దాదాపు 43.14 లక్షల మందిని స్వయం సహాయక బృందాలుగా రిజిస్టర్ చేసి, ఇప్పటికే దాదాపు 500 రూపాయల పెన్షన్ చొప్పున 380 మందికి ఇస్తున్నాము. కాకపోతే, అధ్యక్షా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోబాటుగా మరికొన్ని విషయాలను కూడా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.ఉదాహరణకి...

(INTERRUPTIONS CONTINUED)

MR.DEPUTY SPEAKER: I request all the Floor Leaders to come to my Chambers. Now, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10.14 a.m.)

మ.12.10

(The House re-assembled at 12.15 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(టిఆర్ఎస్ సభ్యులు "జై తెలంగాణా" అని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

MR.DEPUTY SPEAKER: Thank you for the welcome. I have tried my best. I have invited all the Floor Leaders to come to my Chambers and express their opinion. I am requesting you all to co-operate. అందరూ సహకరించండి. This is the fourth day. ఈ రోజన్నా మనం సభను జరుపుకోవాలి. మనం చర్చించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి.

(స్పీకర్ పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు "సాధిద్దాం, సాధిద్దాం తెలంగాణా సాధిద్దాం", "అసెంబ్లీలో తెలంగాణా పై తీర్మానం ప్రవేశ పెట్టాలి" అని నినాదాలు చేయసాగారు – కొంత మంది టిడిపి సభ్యులు కూడా పోడియం వద్దకు చేరుకుని నినాదాలు చేయసాగారు.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్, టిడిపి సభ్యులనుంచి సభకు అంతరాయం)

గవర్నర్ గారి ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం గురించి మీరు (పోడియం వద్దనున్న సభ్యుల నుద్దేశించి) మాట్లాడండి. You discuss the issue threadbare. In detail, you discuss. I am willing to run the House extra hours. You please discuss. అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(ఈ సందర్భంలో డా.నాగం జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కొంత మంది తెలంగాణా టిడిపి సభ్యులు "పార్లమెంటులో తెలంగాణా బిల్లు వెంటనే ప్రవేశ పెట్టాలి" అని రాసివున్న ప్లకార్డును ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(INTERRUPTIONS CONTINUED)

All of you please cooperate. Yes, somebody from the Opposition on the Motion of Thanks on Governor's Address.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు, వెల్‌లో ఉన్న టిడిపి సభ్యులు నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ఇంతలో సిపిఐ పార్టీ సభ్యులు కూడా స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

## గవర్నరు ప్రసంగంపై తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని గవర్నర్ గారు మాట్లాడినందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సందర్భంలో మనం తప్పనిసరిగా ఒక విషయాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ గారు ప్రసంగం చేయడమనేది రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు చేసిన ఒక సాంప్రదాయం. ఈ సభ గానీ, శాసన పరిషత్ గానీ దాదాపు 3 వేల సంవత్సరాల పైన నాగరికత వచ్చిన తరువాత ఏర్పాటు చేసినటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలిచే ఈ చట్ట సభల్లో రాజ్యాంగం ద్వారా నియమితులైన గవర్నర్ గారి ప్రసంగాన్ని వ్యతిరేకించడం గానీ, అవమానించడం గానీ లేదా వారి కుర్చీని లాగడం గానీ ఇదంతా రాజ్యాంగం మీద జరిగిన దాడిగా, ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడిగా భావించవలసి వస్తున్నది. తెలంగాణా అంశం వద్దని ఎవరూ చెప్పడం లేదు. మన ఉద్దేశాలు ఎంత ఉన్నతంగా ఉంటాయో ఆ ఉద్దేశాల లక్ష్యాలు చేరుకోవడానికి ఉన్న మార్గాలు కూడా అంతే ఉన్నతంగా ఉండాలి తప్ప ఆ మార్గాలు మన ప్రజాస్వామ్యాన్ని కూల్చే విధంగా ఉంటే చట్ట సభల ద్వారా, రాజ్యాంగం ద్వారా మనం సాధించాలనుకునే తెలంగాణా రాష్ట్రానికి అవరోధంగా ఉంటుంది తప్ప అది తెలంగాణా సాధించే ప్రక్రియకు ఉపయోగపడుతుందని నేను భావించడం లేదు.

మ.12.20

ఈ సభలో ఉన్నటువంటి గౌరవ శాసన సభ్యులందరు కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన నియోజక వర్గాల ద్వారా, ప్రజల చేత ఎన్నుకోబడి, శాసన సభ్యులుగా ఇక్కడకు వచ్చిన మనమందరం కూడా, మన ఒక్కరి హక్కులేకాకుండా, సభలో ఉన్నటువంటి 294 మంది సభ్యుల హక్కులను కూడా కాపాడవలసిన బాధ్యత ఈ సభలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మనం రక్షించుకోకపోతే, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కోల్పోయే ప్రమాదం, రాష్ట్రంలో ఉన్న బలహీనుల మీద అత్యంత ప్రభావం ఉంటుంది. రాజ్యాంగం బలవంతులతోబాటు బలహీనులకు కూడా సమానమైన హక్కుల్ని కల్పించింది. ఆ హక్కుల్ని రక్షించుకోవడం కోసం, తీసుకోవాల్సిన చర్యలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గవర్నర్ గారిని అట్లాగే ఈ శాసనసభా ప్రాంగణంలో తోటి శాసన సభ్యుడి పైన జరిగిన దాడిని తప్పనిసరిగా సభలో ఉన్న ప్రతి ఒక్క శాసన సభ్యుడు కూడా ముక్త కంఠంతో ఖండించాలి. రాజ్యాంగాన్ని తోటి శాసన సభ్యుల్ని గౌరవించుకోవాల్సిన సాంప్రదాయాలను కూడా మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తూ, గవర్నర్ గారికి సభ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(టీడీపీ, టీఆర్ఎస్, సీపీఐ, బీజేపీ పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు సభాపతి పోడియం చుట్టూ చేరి "పార్లమెంటులో తెలంగాణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు)

MR. DEPUTY SPEAKER: Rajender Garu.. I have told you. Every body will get an opportunity to speak.

Please cooperate. I request all the Members to go back to your seats.

( Interruptions)

I request the Floor Leaders to call their Members back.

( Interruptions)

On the Motion of Thanks of the Governor's Address, some one has to speak from the Opposition members.

( Interruptions)

You can debate on the Motion of Thanks. గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో మీరు చర్చించవచ్చు. ఈ అంశం పైన మీరందరు మాట్లాడవచ్చు, చర్చించవచ్చు. అవకాశం మీకు ఉన్నప్పుడు ఎందుకు ఉపయోగించుకోరండీ.. I have made all my efforts. ఫ్లోర్ లీడర్లందరినీ పిలిచి రిక్వెస్ట్ చేశాను. All of you please cooperate.

( Interruptions )

MR. DEPUTUY SPEAKER:- Mr. Dronamraju Srinivasa Rao garu, please second the Motion.

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-దక్షిణ): అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అట్లాగే, మొన్న రాష్ట్ర గవర్నర్ గారు వారి ప్రసంగంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యాలు – శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి మదిలో మెదిలిన రచ్చబండ కార్యక్రమాన్ని మనం ప్రజల దగ్గరకు తీసుకుపోవాలి, ప్రజల యొక్క ఆశయాలను, భావాలను అర్థం చేసుకొని, ప్రజలకు కావలసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మనం ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, అది ప్రజల యొక్క అభిమానాన్ని, అన్ని వర్గాల ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఈ ప్రభుత్వం సఫలీకృతమయిందని నేను హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. 2004 నుంచి 2009 వరకు, అట్లాగే 2009వ సంవత్సరంలో డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత, ఆయన నిండు శాసనసభలో ఏవైతే కొన్ని కార్యక్రమాల గురించి చెప్పారో, అవన్నీ కూడా ఇవాళ, శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఒక ప్రణాళికాబద్ధంగా అవన్నీ అమలు చేయాలనే ఉద్దేశంతో, ఎందుకంటే, భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రారంభించని కొన్ని నిర్దిష్టమైన కార్యక్రమాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. అవి మామూలు కార్యక్రమాలు కావు. సాహసోపేతమైన, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు. ఆరోగ్యశ్రీ కానివ్వండీ, ఫీజు రీయింబర్స్‌మెంటు కానివ్వండీ, రేషన్ కార్డులు కానివ్వండీ లేదా ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కానివ్వండి, రెండు రూపాయలకు కిలో బియ్యం కార్యక్రమం, ఇవన్నీ కూడా పేదవాడి

కోసం పెట్టిన కార్యక్రమాలు. అందు కొరకు ఏదైతే ప్రజలు బాధపడుతున్నారో, ఆ బాధను అర్థం చేసుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమలన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నారు. అంతేకాకుండా, ఈ రోజు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా మనం ఒక్కసారి చూసుకుంటే...

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు : ప్రభుత్వాన్ని ముందుకు నడపాలనే ఉద్దేశంతో, ముందుకు వెళుతున్నారని హృదయపూర్వకంగా నేను చెబుతూ, శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

MR.DEPUTY SPEAKER: I request all the Members to cooperate in the interest of the House and in the Interest of the State also. దయచేసి అందరూ సహకరించండి.

(Interruptions)

All of you please cooperate.

The House is adjourned for Half-an-Hour.

(At 12-28 P.M. the House adjourned for half-an-hour.)

మ.1.40

(విరామానంతరం సభ తిరిగి 1.40 గంటలకు సమావేశమైనది. గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR.D EPUTY SPEAKER: I request the Hon'ble Members to please co-operate. Now reply by the Hon'ble Chief Minister.

(టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం దగ్గరికి వచ్చి జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక్క నిమిషం ఉండండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం; తీర్మానం

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): ఇది శోచనీయం. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చలో గౌరవ సభ్యులు అడిగిన అంశాలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పడం జరుగుతుంది. అసలు చర్చనే జరగనివీయకుండా చేస్తే సమాధానం చెప్పాలంటే కూడా చాలా కష్టమైన విషయమే. గవర్నర్‌కు సంబంధించి కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌ను మనం పాస్ చేసుకోవాలి. మీరు ప్రస్తావిస్తున్న సమస్య గురించి వ్యతిరేకత ఉన్నదా లేదా అనే అంశం వారి ప్రసంగంలో లేదు. కేవలం సమస్యలు మరియు సభ్యులు అవలంభించిన పద్ధతుల గురించే సభ్యులను సస్పెండ్ చేయడం జరిగింది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అందరూ చర్చించుకొని మన రాష్ట్ర ప్రజల అభివృద్ధి గురించి ఏ విధంగా ముందుకు వెళ్లాలి, వారి సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రసంగించడం జరిగింది.

(టి.ఆర్.ఎస్ సభ్యులు తెలంగాణ గురించి ఒక్క మాట కూడా గవర్నర్ గారి ప్రసంగంలో లేదని అనసాగారు)

తెలంగాణ సమస్య కొత్త సమస్య కాదు. ఇది గత యాభై సంవత్సరాల నుంచి వివిధ దశలలో వివిధ అంశాల వారీగా వస్తున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా దాని ప్రాముఖ్యతను గమనించి శ్రీకృష్ణ కమిటీని వేయడం

జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి శ్రీ కృష్ణ కమిటీ రిపోర్ట్‌ను అన్ని పార్టీల వారికి ఇవ్వడం జరిగింది. అన్ని పార్టీల వారు సంబంధిత రిపోర్ట్‌ను చదివి వారి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే ఈ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దానిని తు.చ తప్పకుండా పాటించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజాస్వామ్యంలో మనల్ని ఎన్నుకున్న ప్రజల సమస్యలను తీర్చే ముఖ్య కర్తవ్యం మనందరి మీద ఉన్నది.

(టి.ఆర్.ఎస్ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు కొనసాగించారు)

రచ్చబండ కార్యక్రమం గురించి మీరు చాలా వ్యతిరేకంగా మాట్లాడారు. మీరు గమనించాల్సిన అంశమేమిటంటే రచ్చబండ కార్యక్రమంలో 66 లక్షల దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయి. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీమ్స్ ద్వారా రాష్ట్రంలో 21 లక్షల మందికి మేలు జరిగితే 60 లక్షల మందికి పావలా వడ్డీని వర్తింపజేశాం.

(అధికార పక్ష సభ్యులు నుంచి చప్పట్లు)

రచ్చబండ కార్యక్రమానికి కోటిన్నర మంది జనం వచ్చారంటే ప్రజలకు సంబంధించిన అంశాలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికున్నదని తెలియచెప్పడమే ప్రజలు హాజరు కావడానికి నిదర్శనం.

(టి.ఆర్.ఎస్ సభ్యులు తెలంగాణ తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని నినాదాలు చేయసాగారు)

దయచేసి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను. తెలంగాణ అంశం గత యాభై సంవత్సరాల నుంచి ఉన్నది. ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ. ఆ ప్రక్రియను ఓపికతో ప్రజలకు ఏ రకమైన ఇబ్బంది కలుగకుండా మనందరం కలిసి చేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉన్నది. యాజిటేషన్‌కు సంబంధించి ముఖ్యంగా రెండు అంశాలను ఖచ్చితంగా చెప్పాలి.

(టి.ఆర్.ఎస్ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు కొనసాగించారు)

(టి.డి.పి సభ్యులు డా.నాగం జనార్ధన్ రెడ్డి గారు పార్లమెంటులో తెలంగాణ బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలనే ప్లకార్డును గౌ. ఉప సభాపతి వైపు చూపిస్తూ వారి స్థానంలో నిలబడ్డారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ముఖ్యమంత్రి గారు చెప్పేది వినండి. వారు మీ సమస్య గురించే మాట్లాడుతున్నారు. దయచేసి సహకరించండి.

తెలంగాణ గురించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునేంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నది. కేంద్రం నిర్ణయం చేసిన తర్వాత దానిని తు.చ తప్పకుండా పాటించడం జరుగుతుందని ఇదివరకే స్పష్టంగా చెప్పడం జరిగింది.

(టి.ఆర్.ఎస్ సభ్యులు ప్రసంగాలు వద్దు, తెలంగాణ ముద్దు అంటూ నినాదాలు కొనసాగించారు)

రచ్చబండ కార్యక్రమాన్ని మీరంతా వ్యతిరేకించారు. రేషన్ కార్డులకే దాదాపు 32 లక్షల అర్జీలు రావడం జరిగింది. 4,63,000 మందికి ప్రభుత్వం ఇప్పటి వరకు పంపిణీ చేయడం జరిగింది. వీటిలో హౌసింగ్, పెన్షన్‌లు, పావలా వడ్డీ, అభయహస్తం, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ వంటివి ఎవరైతే అర్హులై ఉండి కూడా వారికి ఈ స్కీమ్స్ అందలేదో అటువంటి వారికి అందజేయడం కోసమే రచ్చబండ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వానికి మరోమారు గుర్తు చేసిన విషయమేమిటంటే భవిష్యత్తులో కూడా పదే పదే ఇటువంటి కార్యక్రమాలు పెట్టి మా దగ్గరికి వచ్చి మా అవసరాలను తీర్చాల్సిన బాధ్యత మీ ప్రభుత్వంపైన ఉన్నదని అన్నారు.

(టి.ఆర్.ఎస్ సభ్యులు తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నినాదాలు కొనసాగించారు)

రచ్చబండ కార్యక్రమానికి వేల సంఖ్యలో జనం వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రజలకు మేలు చేయాలంటే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు మీరు అడ్డు రావద్దని కోరుతున్నాను. సంక్షేమ కార్యక్రమాలకు మీరు కూడా సహకరిస్తే మిగతా అంశాలలో ప్రభుత్వం కూడా మీకు సహకరిస్తుందని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం 2004 సంవత్సరం నుంచి మొదలు పెట్టిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేయడానికి మేమందరం నిరంతర కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్నది. రైతుకు, సంక్షేమానికి రెండింటికీ బ్యాలెన్స్ చేసుకొని ఇండస్ట్రియలైజేషన్‌లో కూడా వెనుకబడకుండా చూసేందుకు కృషి చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్ సభ్యులు అసెంబ్లీలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నినాదాలు చేయసాగారు)

నిన్ననే టాటా గ్రూపుకు సంబంధించి ఒక పెద్ద ఇండస్ట్రీ" ఏరోస్పేస్" వెయ్యి కోట్ల రూపాయలతో వచ్చింది. వెనుకబడిన ప్రాంతమైన జహీరాబాద్‌లో మహీంద్రా ట్రాక్టర్స్‌వారు ఒకటిన్నర లక్షల యూనిట్‌లు తయారు చేయడానికి త్వరలో అగ్రిమెంట్ ఎంటర్ అవుతున్నారు. అభివృద్ధికి మనం ఆటంకం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మనపైన ఉన్నది. అలాగే వైజాగ్‌లో కూడా న్యూక్లియర్ పవర్ జనరేషన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కోసం 2,800 కోట్ల రూపాయలతో ఒక ఇండస్ట్రీ వస్తున్నది. అభివృద్ధికి మీరు ఆటంకం కల్గించవద్దని నేను మరోమారు కోరుతున్నాను.

(టి.ఆర్.ఎస్ సభ్యులు ప్రసంగాలు వద్దు, తెలంగాణ ముద్దు అంటూ నినాదాలు కొనసాగించారు)

ఇప్పటివరకు మా ప్రభుత్వం మొదలు పెట్టిన కార్యక్రమాలన్నీ తు.చ తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా చూస్తాము. పేద ప్రజల సంక్షేమం కోసమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. దురదృష్టవశాత్తూ రాజశేఖర్‌రెడ్డి గారు మరణించారు. ప్రభుత్వంలో వారున్నప్పుడు ప్రజలకు వాగ్దానం చేసిన అంశాలన్నింటినీ పూర్తి చేయడానికే ఈ ప్రభుత్వమున్నది, దీనికి మీ అందరి సహాయ సహకారాలు కూడా కోరుతున్నాను.

(టి.ఆర్.ఎస్ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు కొనసాగించారు)

ప్రతిపక్షంలో మీరు ఇప్పటికే రెండో టర్మ్‌లో ఉన్నారు. మీరు మాకు సహకరించకపోతే మూడవ టర్మ్ కూడా ప్రతిపక్షంలోనే ఉండాల్సి వస్తుంది. అందువల్లనే మీ సహకారం మేం కోరుతున్నాము. పేద వారి అభివృద్ధి కోసం మీ సహకారం మాకు పూర్తిగా కావాలని మేం కోరుతున్నాం. పేద ప్రజల కోసం మేం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయడం లేదు. పేద ప్రజల గురించి కేంద్రంలో ప్రధాని మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ గారి నాయకత్వంలో కేంద్రం నుంచి నిధులు మన రాష్ట్రానికి పెద్దయెత్తున వస్తున్నాయి కాబట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేయగల్గుతున్నాము. భవిష్యత్తులో కూడా వీటిని కొనసాగించి ముందుకు తీసుకుపోయే విధంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

( తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు "టి.డి.పి శాసనసభ్యులపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి" అనే ప్లకార్డులను పట్టుకుని వారి వారి స్థానాల వద్ద నిలబడ్డారు)

మ. 1.50

మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రంలో చేయడం లేదు. పేద ప్రజలకు కేవలం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, అక్కడ కేంద్రంలో యు.పి.ఎ. ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ గారి అధ్యక్షతన, డా.మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి అధిక మొత్తంలో నిధులు వస్తున్నాయి.

(తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు సర్వశ్రీ కె.తారకరామారావు, జి.అరవిందరెడ్డి, న ల్లాల ఓదెలు, డి. వినయ భాస్కర్, పోచారం శ్రీనివాస రెడ్డి, కావేటి సమ్మయ్య, కొప్పుల ఈశ్వర్ తదితరులు పోడియం వద్ద నిలబడి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ, "ప్రసంగాలు వద్దు - తెలంగాణ ముద్దు" అంటూ నినాదాలను కొనసాగించారు).

(అదే సమయంలో తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ మోత్కుపల్లి నర్సింహులు, డా.ఎన్. జనార్థన్ రెడ్డి, కె.దయాకర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, డి.నరేంద్ర కుమార్, శ్రీమతి డి.అనసూయ, శ్రీమతి కె.సీతా దయాకర్ రెడ్డి, శ్రీమతి ఎ.అన్నపూర్ణమ్మ తదితరులు తమ స్థానాల్లో నిలుచుకుని సభకు అంతరాయం కల్గించసాగారు.)

అందుకే రాష్ట్రంలో ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కాబట్టి వీటిని కొనసాగించి, ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకొంటుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. కావున గౌరవ సభ్యులందరిని మరో మారు కోరేదేమిటంటే, మొన్న గవర్నర్ గారి ప్రసంగం సందర్భంగా జరిగిన సంఘటన గురించి ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు కనీసం ఖండించకపోవడం పట్ల నేను తీవ్రంగా నా నిరసనను సభకు తెలియజేస్తున్నాను. ఈ సభలో ముప్ఫయ్, ముప్ఫయ్ ఐదు సంవత్సరాల నుంచి ఉన్నవాళ్లం మనం. కానీ మొన్న కొంత మంది గవర్నర్ వ్యవస్థ పైనే దాడి చేయడానికి ప్రయత్నం చేశారు. గవర్నరంటే కేవలం ఒక వ్యక్తి కాదు. ఒక వ్యవస్థ లాంటిది. ఆనాడు జరిగిన దాడిని కూడా ఖండించలేని దుస్థితిలో మన ప్ర తిపక్షం ఉండడం చాలా సిగ్గు చేటుగా నేను భావిస్తున్నాను. అటువంటి పరిస్థితి ఉండకూడదు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు ఉంటుంది. ఆ హక్కును హరించే అధికారం ప్రజాస్వామ్యంలో ఏ ఒక్కరికీ లేదు. ఏ విధంగా మన మందరం కూడా రెండున్నర లక్షల జనాభాతో ఎన్నుకోబడి ఈ సభలో ప్రవేశించాం. మనమే ప్రజాస్వామ్యాన్ని కించపర్చే విధంగా ప్రవర్తిస్తే మనమే సామాన్య ప్రజల దగ్గర నవ్వులపాలు

కావల్సి వస్తుంది. ఆ నవ్వులపాలు మనమందరం కాకూడదు. ఈ ప్రజాస్వామ్యం ముందుకుపోవాలంటే, ప్రజాస్వామ్య విలువలను ముందరకు మనమే తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేయాలి. భేదాభిప్రాయాలు మనకు ఎప్పుడు ఉంటాయి. మనిషికి ఉన్నటువంటి ఐదు వేళ్లే సమానంగా ఉండవు. ఉన్న ఐదు వేళ్లే వేరే, వేరే ఉంటాయి. కాబట్టి ఉన్నటువంటి భేదాభిప్రాయాలను ముందుకు తీసుకుపోకుండా, అభివృద్ధి పథంలో నడుస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు పోతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, సభలో ప్రవేశపెట్టిన గవర్నర్ గారి ప్రసంగంపై తీర్మానాన్ని అందరు ఆమోదించాలని, సపోర్ట్ చేయాలని నేను మీ ద్వారా అందరిని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ కె.తారకరామారావు, జి.అరవిందరెడ్డి, నల్లాల ఓదెలు, డి. వినయ భాస్కర్, పోచారం శ్రీనివాస రెడ్డి, కావేటి సమ్మయ్య, కొప్పుల ఈశ్వర్ తదితరులు స్పీకర్ పోడియం దగ్గర నుంచి "ప్రసంగాలు వద్దు - తెలంగాణ ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ముఖ్యమంత్రి గారు కూడా మీకు క్లియర్‌గా చెప్పారు. ఏమిటంటే, తెలంగాణ అంశం పైన కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా పూర్తి స్థాయిలో ప్రభుత్వం సహకరించడానికి సిద్ధంగా ఉంది. Please cooperate.

There are sixteen amendments to the motion of thanks on the Governor's address before the House. I shall now put the amendments (1 to 16) to vote. (అనుబంధము-1)

The motion moved by Sri Mallu Bhatti Vikramarka, Government Chief Whip is before the House.

The question is:

"That the Members of XIII Andhra Pradesh Legislative Assembly assembled in this Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 17.02.2011".

(PAUSE)

The Motion was adopted and the address was presented.

The House is adjourned to meet again at 5.00 p.m. on Tuesday, the 22nd February, 2011.

**(The House then adjourned at 1.54 p.m. to meet again at 5.00. p.m. on Tuesday, the 22nd February, 2011).**

సా.5.00

(సభ సాయంత్రం 5.00 గంటలకు తిరిగి సమావేశమైంది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చారు. 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' 'ప్రసంగాలు వద్దు తెలంగాణా ముద్దు' అంటూ నినాదాలు చేశారు. )

('తెలంగాణా ఏర్పాటుకు శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి' అన్న ప్లకార్డ్సని ప్రదర్శించారు)

MR. DEPUTY SPEAKER : Is this proper? You can request the Government. You can debate about it. I am willing to accommodate you. Lakshminarayana Garu it is not proper. I hope, you will understand it. I do not think it is appropriate.

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చారు. 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' 'ప్రసంగాలు వద్దు తెలంగాణా ముద్దు' అంటూ నినాదాలు చేశారు. )

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Chief Whip Garu,

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, సభలో ఉన్న సభ్యులకు చిన్న విజ్ఞప్తి చేద్దామని ఆలోచన తప్ప దీన్ని ప్రక్కదోవపట్టించాలని కాదు. I just want to make a small request to all the respectable Members. రాష్ట్రంలో కొన్ని లక్షల మంది పేద ఎస్.సి. ఎస్.టి., బి.సి. మరియు ఇ.బి.సి. వర్గాల పిల్లల ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ గురించి చాలా మంది విద్యార్థులు బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారని చాలా రకరకాలైన వార్తలు వింటున్నాం. ఈ సందర్భంలో తప్పనిసరిగా, బాధ్యత గల నాయకులుగా మన పిల్లల భవిష్యత్తు, క్షేమం ఆలోచించి, ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యను చర్చించి పరిష్కరించడానికి ముందుకు వచ్చింది. వారికి

కావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయడానికి ముందుకు వచ్చింది. ముందు దీనిపై చర్చించండి. నిజంగా ఎస్.సి. ఎస్.టి. బి.సి.,ఇ.బి.సి.ల పిల్లలపై ప్రేమ ఉన్నా, దయ ఉన్నా, వారంతా చదువుకొని బాగుపడాలని మీరు కోరుకొంటున్నా తప్పని సరిగ ఈ విషయంలో చర్చకు రావాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. మీరు చెప్పే సమస్యపై మాకు రెండో ఆలోచన లేదు. ఆ సమస్యపై కూడా మేం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆ సమస్య కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉందని ఉదయాన ముఖ్యమంత్రి గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ప్రతి విషయానికి దీన్ని అడ్డు పెట్టి, పేద వారి పిల్లలకు అన్యాయం చేస్తామనే ఆలోచన సరైంది కాదు. దయచేసి వారిని (టి.ఆర్.ఎస్ సభ్యులను) చర్చకు రావాల్సిందిగా నేను కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : బి.ఏ.సి. నిర్ణయం మేరకు షార్ట్ డిస్కషన్‌లో ఈ రోజు పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పై చర్చిద్దామని అనుకొన్నాం. బి.ఏ.సి.లో తీర్మానం చేసుకొని దానికి సహకరించకపోతే ఎట్లా? బి.ఏ.సి. నిర్ణయానికి మనం కట్టుబడి ఉండాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయాన్ని చర్చించడానికి సమయం కేటాయించుకొన్నాం. You do not want the issue to be discussed. ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ పై చర్చ వద్దా?

(అంతరాయం)

అవసరం లేదంటే ఎట్లా? బి.ఏ.సి.లో నిర్ణయం తీసుకొన్నాం.

(అంతరాయం)

I am appealing to you. రాజేందర్ గారు, దయచేసి మీ సభ్యులను వెనక్కి పిలిపించుకోండి. తరువాత మీకు మాట్లాడ్డానికి అనుమతిని ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ : వారికి అవకాశం ఇచ్చారు. మాకూ అవకాశం ఇవ్వండి.

MR.DEPUTY.SPEAKER: He has made an appeal. మీ సభ్యులను మీరు వెనక్కి పిలిపించుకోండి. తరువాత మీకు మాట్లాడ్డానికి అవకాశాన్ని ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, బి.ఏ.సి.లో తీసుకొన్న నిర్ణయం మేరకు, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం, అదే విధంగా ప్రతిపక్షాలకు చెందిన గౌరవ సభ్యులు చెప్పే సలహాలు, సూచనలను తీసుకొని రాబోయే కాలంలో పేద విద్యార్థులకు ఎస్.సి., ఎస్.టి. బి.సి. మరియు ఇ.బి.సి. లకు సంబంధించిన ప్రధానమైన అంశాన్ని ప్రత్యేకంగా చర్చకు తీసుకొందామని అనుకొంటున్నాం. ఈ అంశాన్ని చర్చించుకోడానికి మంచి అవకాశం ఉంది. కానీ, ఆ

అవకాశాన్ని 'మేం ఉపయోగించుకోం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వద్దు, స్కాలర్‌షిప్స్ వద్దని' మా సోదరులు రాజేందర్ గారు అన్నా, మా రామారావు సోదరుడు ఈ రోజు పేదలకు ఫీజులు వద్దన్నా, స్కాలర్‌షిప్స్ వద్దన్నా ఖచ్చితంగా మా కాంగ్రెస్ ప్రభుత్వం, ఫీజులను, స్కాలర్‌షిప్స్‌ని ఇచ్చి తీరుతుంది. పేద విద్యార్థులను ఉద్దేశించి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం మాది. తెలంగాణాలో ఉంటున్న ఎస్.సి., ఎస్.టి. మరియు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మాట్లాడే అవకాశాన్ని తెస్తే, మీరు దాన్ని ఉపయోగించుకుని చర్చలో పాల్గొనాలని కోరుతున్నాం. అప్పీల్ చేస్తున్నాం. I appeal through the chair. Please try to cooperate keeping in view of the interests of the weaker section students. I appeal, through the Chair, to the T.R.S. Party members, my learned colleagues, డబ్బుని ఏ విధంగా ఇస్తున్నామో, దీనిని తప్పుదారి పట్టించే ప్రయత్నం ఎవరు చేస్తున్నారో చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందా? లేదా? నేడు ఐదు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా ఇస్తూ, మేము తిట్లు తినక్కరలేదు. ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది, మేం చెప్పితీరుతాం.

MR.DEPUTY SPEAKER : Please cooperate. I will give you an opportunity if your members go back. Please go back to your seats.

(అంతరాయం)

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు.)

MR.DEPUTY SPEAKER : Please go back to your seats.

( Interruptions)

The House is adjourned for fifteen minutes

(Then the House adjourned for 15 minutes at 5-10 p.m.. )

సా.5.40

**(The House re-assembled at 5.46 P.M with Hon'ble Deputy Speaker in the Chair.)**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే ప్లకార్డులు చేతబూనిన తెరాస సభ్యులు సభాధ్యక్ష స్థానం ముందుకు చేరుకుని అక్కడ సభ్యులకు ఎదురుగా నిలబడి వాటిని సభ్యులకు ప్రదర్శిస్తూ "జై తెలంగాణా" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

MR. DEPUTY SPEAKER: I thought you would take a break.

(సభాధ్యక్ష స్థానం ముందు నిలబడివున్న తెరాస సభ్యులు "అసెంబ్లీలో తీర్మానం వెంటనే ప్రవేశపెట్టాలి........జై తెలంగాణా" అంటూ తమ నినాదాలు కొనసాగించారు )

MR. DEPUTY SPEAKER: You have also to follow some basic principles.

(సభాధ్యక్ష స్థానం ముందు నిలబడివున్న తెరాస సభ్యులు "కాంగ్రెస్ సభ్యులారా దయచేసి మీరందరూ సహకరించాలి........ అసెంబ్లీలో తెలంగాణా తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి...... యుపిఎ ప్రభుత్వమిచ్చిన హామీని నెరవేర్చాలి...... జై తెలంగాణా" అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

శ్రీ ఇ.రాజేందర్ (మైకు లేకుండా) ః విద్యార్థులు చచ్చిపోతున్నారు సార్.......

MR. DEPUTY SPEAKER: I am assuring you. ( రాజేందర్ గారూ మీ సభ్యులను వెనక్కు పిలవండి Please call back them....... సమస్యకూ, దీనికీ ఏమైనా లింకు ఉందా? విద్యార్థుల ఫీ రీయింబర్స్‌మెంట్ గురించి చర్చించటానికి ఈ సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసుకున్నాము. దాన్ని గురించి చర్చించండి........ సలహాలివ్వండి...... అంతే కాని ఏమిటండీ ఇది? Rajender garu, please call your Members back. It is not proper. You advise your Members. You please call your Members back.

(సభాధ్యక్ష స్థానం ముందు నిలబడివున్న తెరాస సభ్యులు "తెలంగాణా ప్రాంత ఎమ్మెల్యేల్లారా నోరు విప్పాలి........ " జై తెలంగాణా " అని నినాదాలు చేశారు.)

MR. DEPUTY SPEAKER: Rajender garu, you please advise your Members to come back. It is not proper. బిఏసిలో తీసుకున్న నిర్ణయం మేరకు విద్యార్థులకు సంబంధించిన ఫీ

రీయింబర్స్‌మెంట్ గురించి చర్చించటానికి ఈ రోజు సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసుకున్నామని మీకు తెలుసు కదా! Please ask them to come back.

(సభాధ్యక్ష స్థానం ముందు నిలబడివున్న తెరాస సభ్యులు " విద్యార్థులకు ఫీ రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించాలి ........ అసెంబ్లీలో తెలంగాణా తీర్మానం ప్రవేశపెట్టాలి ............ జై తెలంగాణా " అంటూ నినాదాలు చేశారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారూ, సభ్యులకు ఏదైనా అపీల్ చేస్తారా?

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్దేశించబడిన ఈ చర్చలో గౌరవ సభ్యులందరూ పాల్గొని అవసరమైన సలహాలివ్వాలని నేను వారికి అపీల్ చేస్తున్నాను.

(సభాధ్యక్ష స్థానం ముందు నిలబడివున్న తెరాస సభ్యులచే నినాదాల కొనసాగింపు..... అంతరాయం.....)

సా. 5.50

MR. DEPUTY SPEAKER: This is not fair. This is not appropriate at all.

(తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు సర్వశ్రీ కె.తారకరామారావు, జి.అరవిందరెడ్డి, కొప్పుల ఈశ్వర్, నల్లాల ఓదెలు, డి. వినయ భాస్కర్ స్పీకర్ పోడియం దగ్గర నిలుచుకుని "జై తెలంగాణ జై, జై తెలంగాణ" అని, "విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించండి - తెలంగాణ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టండి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: బి.ఏ.సి.లో మనమంతా ఈ అంశాన్ని గురించి చర్చించుకుందామని నిర్ణయించుకున్నాం, ఆ ప్రకారంగానే పార్టీలకు కూడా సభా సమయాన్ని ఈ రోజున కేటాయించుకున్నాం. ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల గురించి కూడా మీరు ఈ సందర్భంలో మాట్లాడండి. మీకు ఇచ్చిన అవకాశాన్ని దయచేసి ఉపయోగించుకోండి.

(ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విద్యార్థులకు చెల్లించండి - తెలంగాణ బిల్లును సభలో ప్రవేశపెట్టండి అంటూ తె లంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు పోడియం వద్దనే నిల్చొని నినాదాలను కొనిసాగిస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: Make an appeal. Minister for Legislative Affairs, please make an appeal.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, గౌరవ శాసన సభ ఉప సభాపతి గారు ఈ సభలో ఉన్న గౌరవ శాసనసభ్యులందరికి కూడా కనబడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన గౌరవ సభ్యులు అలా ప్లకార్డులు పట్టుకుని అడ్డంగా నిలుచుకుంటే ఎలా కనబడతారు. They are obstructing the duties and functions of the Hon'ble Speaker.

అధ్యక్షా, ప్లీజ్ మీరు ప్రతిపక్షాలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకోండి. On this fee reimbursement and scholarships issue whether they want a debate or not? Let's have a discussion, Sir.

MR.DEPUTY SPEAKER: It is very unfortunate, very unfortunate.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, నేను మరొకసారి గౌరవ సభ్యులందరికీ అప్పీల్ చేస్తున్నాను. ఇది పేద విద్యార్థులను ఉద్దేశించి అప్పీల్ చేస్తున్న డిబేట్ సందర్భంలో దయచేసి కోఆపరేట్ చేయమని కోరుతున్నాను.

(సభలో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు పోడియం దగ్గర నుండి నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: Rajender garu, please request your Members to come back to their seats.

(Interruptions)

The House is adjourned for fifteen minutes.

(The House then adjourned at 5.51 P.M.)

**సా.6.20**

(THE HOUSE RE-ASSEMBLED AT 6-23PM
WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(TRS Members rushed into the well, approached the Podium and started shouting "Jai Telangana" slogan)

MR.DEPUTY SPEAKER: Kindly resume your seats.

(ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి, తెలంగాణపై తీర్మానం పెట్టండి" అని నినాదాలు చేయసాగారు)

బీఏసీలో మనందరి నిర్ణయం మేరకు ఈ రోజు సాయంత్రం ఫీజులు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పుల చెల్లింపు గురించి చర్చించుకోవడానికి ప్రత్యేకంగా సమావేశమైనాం.

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ రోజు పేద విద్యార్థుల సమస్యలు అనగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు అత్యంత ప్రధానమైనవి కాబట్టి అన్ని రాజకీయ పార్టీలు ఈ సమస్య మీద మాట్లాడుతున్న పరిస్థితిని, ఈ రాష్ట్రంలో పేద విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించుకొనే సమయంలో ఈ సమస్య మీద ఈ రోజు చట్ట సభలో చర్చ జరగాలని నిర్ణయించినందున ఈ రోజు ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా దానిమీద స్పందించాల్సిన అవసరముంది. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయవలసిన కార్యక్రమంగా మనమందరం చూస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పేద విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి వివరించడానికి గానీ, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఈ రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులందరికీ ఈ సమస్య అర్థమయ్యే విధంగా చర్చ జరగాలని, ఆ ఫలితాలు పేద ప్రజల మనోభావాలను అర్థం చేసుకొనే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలకు అర్థమయ్యే విధంగా కూడా తెలియజేయాల్సిన అవసరముంది కావున సహకరించవలసిందిగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please cooperate. Rajender Garu, దయచేసి మీ గౌరవసభ్యులను మీరు వెనక్కి పిలవండి.

("ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి", "తెలంగాణపై తీర్మానం పెట్టండి" అని నినాదాలు చేయసాగారు)

This is important issue. రాష్ట్రంలోని విద్యార్థులందరూ ఎదురుచూస్తున్నారు. మీరందరూ చర్చను ఉపయోగించుకోండి. ఈ అంశం ప్రాధాన్యతను గుర్తించి చర్చలో పాల్గొని మాట్లాడాలని మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

(తెలంగాణ మంత్రులారా, తెలంగాణ శాసనసభ్యులారా స్పందించండి అని తెరాస సభ్యులు పోడియం వద్దనే నిలబడి సభకు అంతరాయం కల్పిస్తూ నినాదాలు చేయసాగారు)

Rajender garu, please advise your members.

(Interruptions continued)

The House is adjourned to meet again tomorrow morning at 9-00 a.m.

**(The House then adjourned at 6-26 PM to meet again on Wednesday, the 23rd of February 2011)**

* * *